ఆంధ్రభూమి వివిధ వార్షికోత్సవ సంచిక

ఆదివారం 17-4-1966

అనుభవం నేర్పిన పాఠాలు

శరత్‌ప్రియాదేవి కురిపిస్తున్న చిరునవ్వుల వానలో అడిసిపోతూ అమాంతం బాబ్బాన్ని అనుభవిస్తున్నాడు గోపాలబాబు. శరత్‌ప్రియాదేవి అందాల కరిడెం దళ్ళనిండుకున్న విద్యావిధురాలు. నల్లంచు ఎర్రటి పట్టుపరికట్టా అమె మిసమిసలాడుతూ సైడ్ బస్సీతో అకర్షణీయంగా కుట్టబడ్డ డెకరేషన్ జాకెట్టుతో తళతళలాడుతూ జిగేలుమనే రవ్వల దుద్దులతో ఆ బాలకు చిందిస్తూ సౌందర్యానికి మారుపేరుగా భర్తను నవ్విస్తూ, కవ్విస్తున్నది శరత్‌ప్రియాదేవి.

"వ్యాపారం యిక భోజనానికి లేస్తారా?" అంది.

"వద్దోయ్...ఇవాల్టికి నీ అంబాన్నే తింటాను...యింకా వేరేభోజనం వద్దు" అన్నాడు గోపాలబాబు.

"ఇంకా నయం ... నన్నే తింటాన న్నారుకాదు...లేవండి...లేవండి భోజనానికి..." నవ్వుతూ, భర్తగారి బాహుబంధనరుండి బైటపడి వంటింట్లోకి తీసింది. గోపాలబాబుకు ఆమెను అమాంతం తినేశక తప్పలేదు

భోంచేస్తూ గోపాలబాబు భార్యతో అన్నాడు..."ఏమోయ్! నిన్నొక చిన్న విషయం అడుగుతాను సరిగ్గా సమాధానం చెప్తావా?"

"ఏమిటది—అడగండి" అంది భర్త కంఠంలో బంగారాలుచుపకూర వేస్తూ...

"శరత్! నీవు చదువుకున్న దానివి... సంస్కారవంతురాలివి.. ఎంతో నవీనంగానూ, నాగరికంగానూ అలంకరించుకుంటూ, ఆధునిక సంప్రదాయానికి అతీతంగా వుంటావు...కానీ నీలో ఒక్కలోపం నాకు గోచరిస్తున్నది"

"ఏమిటది స్వామీ!" దగ్గరగా వచ్చి అడిగింది.

"ఏమీలేదు...నీవు అందరితోనూ సరళంగా ఎందుకు ఉండవు?... అందరితోనూ మిగతా వారి భార్యలలా ఎందుకు కలిసివుండవు? .. ఆధునిక స్త్రీలు ఎంతో కలుపుగోలుగా వుంటున్నారు...మరి నీవు మాత్రం!?...మాటపూర్తిచేయకుండానే కంచంలోని అన్నం మాత్రం పూర్తి చేశాడు...సమాధానం గాలికలేలా నవ్వింది శరత్‌ప్రియాదేవి..

"నిజంగా, నీరియస్‌గా అడిగుతున్నాను..." అన్నాడు మళ్ళీ

"నా కలా పరపురుషులతో కలసి మెలసి తిరగాలనని కానీ మాట్లాడాలని కానీ అనిపించదు అపద్ధతి నాకుఎందుకో నవ్వరు అపద్ధతులలో మొదట్లో ఏమీలేక పోయినా తరవాత, తరవాత పరిణామాలు చాలా అసహ్యంగా తయారవుతాయి. నేను ఎం. ఏ. చదివిన నంతమాత్రాన, నవీనంగా వస్త్రధారణచేసుకున్నంత మాత్రాన అపని మాత్రము నేను చేయలేను ... నలుగురిలో అలిమూనాన్ని విడిచిపెట్టించలేను.. పిలాయి బాళ్ళతోకలసి మెలసినన్ని హితంగా మెలగ లేనిపూర్వకాలపుస్త్రీత్వమేవాలోఉన్నది, అందరితో "పేక్ హాండ్స్" జరపలేను. అది నా మన స్తత్వం..." అంది నవ్వుతూనే.

"చాలాబాగుంది నువ్వువడ్డించే పాంబారు ...కాని. నీతత్వం బాగుండలేదు. అలా కలసి మెలసి తిరిగినంతమాత్రాన నవిషయపరిణామము సంభవిస్తుందో నా కర్థం కానటం లేదు...శ్రీకాంత్... చూడు...అతనికి పెళ్ళయి బాలుగు నెలలు కాలేదు...అతనూ, అతనిభార్యా ఎలా అందర్లో సరదాగా కలసి మెలసి తిరుగుతుంటారో! అన్ని సోషల్ పార్టీలకు ఇద్దరూ హాజరయి అందర్నీ పలుకరిస్తుంటే ఎంతో బాగుంటుంది."

"కావచ్చు...అది వాళ్ళకృషిమయింది. లోకంలో అందరిమన స్తత్వాలూ ఒకేలా వుండవు...ఎవరి అభిరుచులు వాళ్ళవి... స్త్రీ అంత విచ్చలవిడిగా తిరగడం నాకు నచ్చదు... స్త్రీ అలా బజారున పడ్డప్పుడు సంఘంలో స్త్రీస్థానం మారిపోతుంది...అప్పుడు స్త్రీకంటె మరికనయిన వస్తువు వేరొకటి వుండదు...అలాదిగా సంఘంలో స్త్రీకొక ప్రత్యేకస్థానం వుంది ...వాగరికత పేరిట విప్లవం పేరిట. వ్యక్తిగతచేష్టలతో 'స్త్రీ' స్థానాన్ని నిర్వీర్యంలో నడిపించిటం చేసు ప్రోత్సహించకండి".

"ఏమో బాబూ అనిపించదు...మన మనస్సు మన చెప్పుచేతల్లోవుంటే ఏ అనర్థాలూ జాబిల్లవు..."

"పొరపాటు...మనస్సు అధీనంలో వున్నా...పరిస్థితుల ప్రాబల్యం చెలరేగిపోయినప్పుడు...అనర్థాలకు బారితిస్తుంది .. ఎంతమంది ఎన్ని ఉపన్యాసాలు, సద్ధాంతాలు చేసినా...స్త్రీ 'అబల' అదీ త్వం...దేనుపెరిగిన వాతావరణంవేరు" ...నేను అలవర్చుకున్న అలవాటు వేరు

"అదికాదోయ్! శ్రీకాంత్‌తోకాస్తా మాట్లాడితే ఏంబోయింది...అతనిభార్య బాగో అంచనాపూగా ఉంటున్నప్పుడు"

"ఇది ఏమీ వ్యాపారంకాదు...బదులుకు బదులు పిసికోవటానికి...అయినా అతడు మనుష్యులను అదోరకంగా చూస్తాడు. నాకు అతనితో కలుపుగోలుగా ఉండాలనిపించదులే"

"అ శే నీఅనుమానం" అన్నాడు గోపాలబాబు

భర్తకు ఎలా నచ్చచెప్పాలో అర్థం కాలేదు. ప్రపంచనికి అంతా పూర్తిగా

కె.ఎస్.కె. వెంకటేశ్వర్లు

అవగాహన చేసుకోని అమాయకుడనిపించింది శరత్‌ప్రియాదేవికి

* * * *

అల్లవారింది కాలకృత్యాలు తీర్చుకున్న తర్వాత భార్యఅడిచిన కాఫీ చప్పరిస్తూ అన్నాడు గోపాలబాబు" "అమృతం ఈకాఫీముందర ఎందుకూ పనిరాదు"

"అంటే పంచదార ఎక్కువయిందా?

ఇద్దరూ గలగలా నవ్వుకున్నారు. వాతావరణం ప్రశాంతంగా వున్నది పూలచెట్లమంచి మెల్లగావీస్తున్న గాలి మోసుకువస్తున్న పువ్వుసౌరభంఆదంపతులకు అహ్లాదం కలిగించి చిత్తవిత్త అనుభూతులను కలిగిస్తున్నవి ఆగకోళ్ళహాజా కృతిలో అటాలకరిడెలా మిలమిలా మిసమిసలాడే శరత్‌ప్రియాదేవిని దగ్గరకు లాక్కోకుండా ఉండలేకపోయాడు గోపాలబాబు.

"ఇంకా అస్తమానం ఇలాఅయితే ఇక వంటయినట్లేనీరుఅభీమకళ్ళినట్లు!" ఒలవంతాన వదిలించుకొని వంటింట్లోకి వెళ్ళింది శరత్‌ప్రియాదేవి.

భోజనాలు అయితరువాత గోపాలబాబు ఆఫీసుకు వెళ్ళాడు

శరత్‌ప్రియాదేవి పేపరు చదవుతూ ఏవో పుస్తకాలు చదువుతూ రెండు గంటలు గడిపింది ఇంతలో నిలువు చప్పుడయింది... వెళ్ళి తలుపు తీసింది...

"నమస్తే! గోపాలబాబు లేడా?"

ఆంబులము సములుతిరి నున్నటిగ్లాస్లో వంటె నిల్కులాల్చీలో చక్కగా ముస్తాలై మధ్య పాపిడితో చిరునవ్వుల పదనంతో పలుకరించాడు శ్రీకాంత్!

శ్రీకాంత్‌ను చూసి క్షణం నివ్వెరపోయింది శరత్‌ప్రియాదేవి భర్త లేనప్పుడు యిలా వస్తాడని ఊహించనిఅమెకు జవాబు చెప్పటానికి కొంత సేపుపట్టింది

"లేదు...బజారు కళ్ళారు" నమిటను నిదా కప్పుకుంటూ సమ్రతతో చెప్పింది.

"అలాగా! నేను అనుకుంటూవే వున్నానులెండి...ఏదో పనిమీద ఈ దిశన పోతూ ఇలా వచ్చేశాను...ఓ...మీది లేటెస్ట్ బుక్ రేడియోనా?" అంటూ చనువుగా లోనికి వచ్చాడు శ్రీకాంత్. వచ్చి రిడియో ట్యూన్ చేశాడు. శరత్‌ప్రియాదేవికి ఎలా వారించాలో అర్థంకాలేదు. రేడియోలో ఎవరో గాయని మృదు మధురంగా పాడుతున్నది. కూర్చోమని అనకపోవటం సభ్యతకాదని అయిష్టంగానే కూర్చోయని అంది.

శ్రీకాంత్ కూర్చుంటూ "థాంక్సు" అన్నాడు. మళ్ళా శ్రీకాంతేఅన్నాడు: "చూడండి...మీ రొక్కళ్ళె లంకత ఈ యింటిలో ఏగలు మీ శ్రీకారు లేన

(మిగతా 4వ పేజీలో)

భారత రాజ్యాంగ చట్టంపై గాంధీజీ తత్వ ప్రభావం

సుదీర్ఘ మానవ చరిత్రలో యుగపురుషులు. చరిత్ర ప్రసిద్ధిగన్న మహాత్ముల జీవితాలు విషాదాంతంగానే ముగిశాయి తుదిమైన సుఖాల కోసం జీవిత పరమలక్ష్యాన్ని మహాత్ములువిస్మరించలేదు, మహాత్ముల మహత్తరదృష్టి ప్రపంచపు భవిష్యత్తు గురించే తపిస్తుంది. సామాన్యుల హృదయ కవాటాలు లీకటి కుపాలై సమస్యలమయమై, పరిష్కార మార్గం తెలియని ఆగోచర పరిస్థితిలో ఉన్నవాటినే మహాత్ముల హృదయాలు అనంతజ్యోతితో వెలుగుతాయి మహాత్ముల అస్తిత్వజ్యోతి లో కొన్ని వెలుగైన ఆజ్యోతియే సమస్యకు పరిష్కారమై ప్రపంచాన్ని ప్రగతి మార్గాన తిసుకొనిపోతుంది. అటువంటి మహాత్ముల కోవలోనివారేబాపూజీ.

ఈ హత్య ఆంధ్రలో ఒక జాతీయ కవీంద్రులు. అయితే రాజకీయమువిశాల ఆకాశంలో దేదీప్యంగా ప్రకాశించే ఒక నక్షత్రం. గాంధీజీ. కవీంద్రుడు ఒక భావమయితే గాంధీజీ భావ వ్యక్తుడు. కవీంద్రులు సౌందర్య ఆరాధకులై ఆ గాంధీజీ ధర్మ నిర్వహకులు. వివిధ మనస్తత్వాలు కలిగిన పాత్రికేయులు శాస్త్రవేత్తలూ, విజ్ఞానులూ కళాశిల్పులూ రాజకీయ వేత్తలూ, తత్వవేత్తలూ, కళాకారులూ విరిద్దరిముందు విన మ్రులయారు

గాంధీజీ సత్యవాది, అహింసామూర్తి, శాంతి పిపాస భావమూర్తి. సత్య వాయక సిద్ధాంతాల ద్వారా సత్యాన్వేషణ చేశారు, శాంతికై జరిగిన శాంతిమూర్తి, భారతదేశానికిస్వాతంత్ర్యం కూడ. పవిత్ర సేవా భావమూర్తి జీవించిన వారు. దరిద్రులు ఒక చోట బాపూజీ గురించి ఇలా అన్నారు. "బుద్ధుడు మనుకీర్తిస్తు మానవులను అర మానవత్వ దృక్పథంనుంచి మరల్చుటానికి ప్రయత్నించి విఫలమయినట్లుగా గాంధీజీ విఫలం కావచ్చును. కాని జీవితాన్నే ఒక ఆదర్శంగా రూపొందించిన ఆయన యుగయుగాలుగా ప్రజలకు చిరస్మరణీయులు అవుతారు" అహింస, సాత్యాగ్రహమనే మూడు ఆయుధాలతో స్వాతంత్ర్య సంగ్రామంలో రథసారథ్యం వహించి స్వాతంత్ర్యాన్ని తీసుకొని వచ్చిన గాంధీజీ తత్వప్రభావం మన రాజ్యాంగచట్టంపై ఎంతవరకు ఉందో చూద్దాం. గాంధీజీ ఆశయాలు. అదర్శాలు కార్యక్రమాలకు మన రాజ్యాంగచట్టంలో ఎంతవరకు స్థానాన్ని కల్పించారో చూద్దాం. గాంధీజీ తన జీవితాంతం ఈ విషయాలకై నిర్విరామ కృషి చేశారు 1) అస్పృశ్యతా నివారణ 2) మద్యపాన నిషేధం 3) గ్రామ స్వరాజ్యం, 4) సామాజిక వ్యవస్థ 5) మహిళాభ్యుదయం.

అంటరానితనం రూపుమాపటానికి బాపూజీ తన జీవితాన్నే అంకితంచేశారు. అంటరానితనం హిందూమతంపై ఒక మాయని మచ్చ అన్నారు. దానిగురించి

"మధురశ్రీ"

అమరజీవి నిరవధికదీక్షకు దిగటారు. రాజ్యాంగ చట్టంలోని 17వ నిబంధన ప్రకారం ఈ అంటరానితనం రూపుమాసిపోయింది రాజ్యాంగ చట్టంలో 17వ నిబంధనలో ఈ విధంగా ఉంది; "అంటరానితనం రూపుమాసిపోయింది. దానివలన వివిధమైన ఆచరణ అయినా నిషేధించబడింది ఈ అంటరానితనం ఆచరించటం వల్ల ఏర్పడిన వివిధమైన ఇబ్బందిఅయినా చట్టప్రకారం శిక్షార్హమైనదిగా పరిగణించబడుతుంది"

అస్పృశ్యతా నివారణం గాంధీజీ నిర్మాణ కార్యక్రమంలో ప్రధానమైనది ఈ విషయాన్ని రాజ్యాంగ చట్టంలో రూపొందించటంలో గాంధీజీ తత్వప్రభావం రాజ్యాంగ చట్టంపై ఉందన్న విషయాన్ని విస్మరించలేము. రాజ్యాంగంలో ఈ నిబంధనవల్ల యుగయుగాలుగా సంఘంనుంచి బహిష్కృతులై నలితులుగా భ్రష్టులుగా వెనుకబడిఉన్న హరిజన పోరుకులకు ఒక పవిత్ర స్థానం త్రవ్వు నాక్కును ప్రసాదించినట్లు అయింది.

గాంధీజీ ప్రజలలో ఒకరు. వారినుంచే

(మిగతా 4వ పేజీలో)

"బావా"

మరదలు వ్రాసిన నోట్సును దిద్దుతున్న విజయకుమార్ కోపంగా పళ్ళతో "ఇదిగో! నీ కెన్ని సార్లు చెప్పాను? చదువు చెబుతూన్నప్పుడు అలా పిలవద్దని . ఊ! ఏమిటో చెప్పు" అన్నాడు మళ్ళా నోట్సు వంక చూస్తూ "బావా" అంటూ ముద్దుగా పిలిచిన మరదలు పిల్ల రాజ్యలక్ష్మితో "ఉహు! ఇలా పిలవాలేమిటి? ఏమో బాబూ ఎవర్నో పిలాయి వా ళ్ళను పిలిచినట్లు "మాస్టారూ! మాస్టారూ! "అనటం నాకేం బాగోదు. చక్కగా మనస్సైన వాళ్ళు అందంగా "బావా" అని పిలుస్తూంటే కమదు కుంటావేం. నేను మాత్రం "బావా" అనే పిలుస్తాను. ఆ తర్వాత నీ యిష్టం." అది రాజ్యలక్ష్మి కళ్ళతోనే బావను ఉడిస్తూ.

"అలా పిలిస్తే తంతాను!" విజయకుమార్ ఉక్రోషంగా అన్నాడు. అంతకాదు ఇంకా నేను నీకు చదువు చెప్పేది లేదు నువ్వు చదువుకునేది లేదు అంటే అంటూ చేతిలోని నోట్సు మరదలివలో పడేసి వెళ్ళాడు విజయకుమార్ చిరాకుతో పళ్ళతో

"మాస్టారూ! మాస్టారూ" అంటూ పిలిచింది రాజ్యలక్ష్మి కంగారుగా, లేచి పోతూన్న బావగారి చెయ్యి పట్టుకుని లాగుతూ.

విజయకుమార్ ఆగాడు "ఆ! అలా దారికిరా! అంటూ మళ్ళా పోఫాలో కూలబడి "ఊ! ఇప్పుడు చెప్పు అంటూ మరదలి వళ్ళోని నోట్సును అందుకున్నాడు.

"ఏమీలేదు బావా!" అనిబాలిక్కరుచుకుని "ఏమీలేదు మాస్టారు!" అంటూ దీర్ఘంగా నోట్సును పరిశీలిస్తున్న బావగారిని చూచిఉగిరోయి "అదిగో! వినటం లేదు" అంది మూతిముడుకుచుకుంటూ, రాజ్యలక్ష్మి బావగారివంక ఓరగా చూస్తూ

విజయకుమార్ తలెత్తి "అబ్బల్ల! నన్ను చంపక త్వరగాచెప్పు! నీచదువు

వైజ్ఞ

రాగవతి మరదలు

వి. విజయకుమార్

అని "విజయ్" అని పిలుస్తూంటే నాకేం బాగాలేదు!

"అందుకని!" అన్నాడు విజయకుమార్ చిరచిరగా మరదలిమాటలు విటూ.

"అందుకని...మనం చలాగా పెళ్ళి చేసుకుంటున్నాముకదా నా పేరు రాజ్యలక్ష్మికదూ. నా పేరులోని ముందరి రెండక్షరాలు "రాజ" మీకిచ్చేస్తాను! మీ పేరులోని ముందర మూడక్షరాలు నాకిచ్చేసేయండి అప్పుడు ఎంచక్కా మీరు "రాజకుమార్" నేను "విజయలక్ష్మి"-అంటూ అనింది రాజ్యలక్ష్మి విజయకుమార్‌కు పట్టు మండిపోయింది "నా పేరెలావుంటే నీకేం. మా అమ్మానాన్న పెట్టిన పేరు మార్చటానికి నువ్వెవరంట!" అన్నాడు కోపంగా.

"అదేమిటి బావా! ... సారి ... మాస్టారూ! నేనెవ్వరిని అని అడుగుతారేమిటి. నేనెవ్వరన్నని "నా పెళ్ళాం" అంటూ అందరితోనూ చెప్పుకు తిరుగుతున్నాను. ఆమాత్రం నేనుచెప్పకూడదా? మీరు వినకూడదా? మీరు మాత్రం పేరు మార్చుకోవలసినదే" అంది రాజ్యలక్ష్మి వెటకారంగా.

"ఏమంటేమిటి నువ్వు నా పెళ్ళాం అంటూ అందరితోనూ చెప్పుకు తిరుగుతున్నావా!" కోపంగా అరచాడు విజయకుమార్.

"అదేమి బాకు తెలియదు! మీరు మాత్రం పేరు మార్చేశారుకదే" అంటూ పుస్తకాలన్నీ బావగారి వళ్ళో పడేసి లేచిపోయింది. చిరుకోపంతో.

విజయకుమార్‌కు మతి పోయింది "నీకు పిచ్చేమయినా ఎట్టిందా రాజా! నా పేరు మార్చుకోవటం ఏమిటి! నీకు పుణ్యాం వుంటుంది. ముందు చదువుకో! ఆ తరువాత తిరగ్గా మనం పోతాడుకుందాముగా" అంటూ చేయిపట్టుకుని మరదల్ని అపి ప్రతిమిలాడాడు విజయకుమార్.

"ఊహుం!" తల అడ్డంగా తిప్పింది రాజ్యలక్ష్మి. "ముందు పేరు మార్చటానికి ఒప్పుకోవాలి. ఆ తరువాతే చదువు అంతే" అంది చిలిపిగాబావగారి వంక చూస్తూ రాజ్యలక్ష్మి. అందిగ్గా వస్తలో పడ్డాడు విజయకుమార్. "అలా నేలే "విజయలక్ష్మి" ముందుకూర్చో "అంటూ పుస్తకాలు అందించాడు రాజ్యలక్ష్మికి.

రాజ్యలక్ష్మి విజయగర్వంతో సోఫాలో కూర్చుంది బావగారి వంక చిలిపిగాచూస్తూ. ఆమెకళ్ళల్లోకిచూస్తూ అలాగే వుండిపోయాడు విజయకుమార్ ఉన్నట్టుండి "మాస్టారూ!" అంది రాజ్యలక్ష్మి బావగార్ని పోరకిరటచూస్తూనే.

ఆమె చూపులున్నుంచితప్పించుకుంటూ "మళ్ళా ఏమిటి ?" అన్నాడు విజయకుమార్ ఇబ్బందిగా రాజ్యలక్ష్మి అల్లరిగా నవ్వుతూ "మిమ్మల్ని... ... మిమ్మల్ని" అంటూ దిగిపోయింది "బాకు నిగేమ్తుంది బాబూ" అంటూ "నీ సిగ్గు బంగారంకానూ! ఇంతలో సిగ్గేమిటి ? నన్నుచంపక త్వరగాచెప్పు! ఇలాఅయితే ఈ రేపవత్సరం పరీక్షకున్నే" అన్నాడు విజయకుమార్ జాలిగా మరదలివంక చూస్తూ.

"అయితేచెప్పేస్తున్నాను. మిమ్మల్ని ఒక్కటంటే ఒక్కసారి కొత్త పేరు పెట్టి పిలవాలనివుంది" అంది గబుక్కున

"ఇదేమిటే! ఈ రోజునన్ను ప్రతిక్షణియ్యవా ?" అంటూ గోలపెట్టాడు విజయకుమార్.

"అదేమిటి బావా...సారి..... మాస్టారూ ? అలాగంటారు? మీరుతేళ్ళ నేను మాత్రం మనగలవా? మీనీడే బాగోట !" అంది రాజ్యలక్ష్మి అల్లరిగా నవ్వుతూ. "ఏమిటబ్బా అల్లా పోట్లాడుకుంటున్నారు" అంటూ వచ్చింది అన్నపూర్ణమ్మ వంటింట్లోంచి. విజయకుమార్‌కు ధైర్యంవచ్చింది. "దీనికి నా పేరు బాగాలేదట! నేనూ అదిపేర్లు మార్చుకోవాలిట! నన్ను 'రాజకుమార్' అని పిలుస్తుందిట! తనని 'విజయలక్ష్మి' అంటూపిలవాలిట! ఇదెక్కడయినా వుందా అత్తా!" అంటూఫిర్యాదు చేశాడు.

గబుక్కున రాజ్యలక్ష్మి అందుకుంది. "అది కాదే అమ్మా! అయన అడపేరు ఏమిటాగుది చెప్పు?" "ఆ! వాది అడపేరా?" ఉరిమాడు విజయకుమార్. రాజ్యలక్ష్మి చిన్నగా నవ్వేసి "నువ్వు ఆరోజున మన పనిమనిషి విజయలక్ష్మిని పిలిచావా "విజయా" అంటూ ఈయన గదిలోంచి పరిగెత్తుకురాలేదూ అన్నపూర్ణమ్మ నవ్వాపుకుంది అల్లుడ్ని చూచి అందుకే "రాజకుమార్" అని మార్చుకుంటే బాగుంటుందని చెప్పాను! ఆదేం క్రొత్తగా ఎత్తుకు రావక్కర లేదుగా? నా మొదటి అతరాలు ఇచ్చేస్తానన్నాను తన ముందరి అతరాలు నాకు ఇవ్వమన్నాను. అంతా తన మంచి కోసమే కదటే! ఆ మాత్రం నేను ఇవ్వకూడదా? తను ఇవ్వకూడదా? ఇందులో తప్పేముంది? నువ్వే చెప్పవే అమ్మా! "అంది రాజ్యలక్ష్మి బావగార్ని పుడికిస్తున్నట్టుగా చూస్తూ విజయకుమార్ కంగారుగా అత్తవైపు చూశాడు. అన్నపూర్ణమ్మ ముసిముసిగా నవ్వుతూ "అదేరో ఆ పాఠాలు పూర్తయిన తర్వాత మీరే తేల్చుకోండి. నాకు అవతల లోకెడంత పనివుంది. ఇప్పట్నుంచే పడటంలేదు. రేపు పెళ్ళయితే .అలా సంపాగం చేస్తారట్రా "అంటూ వెళ్ళిపోయింది అన్నపూర్ణమ్మ "మాబావా? అత్తయ్యకూడా మనం పోట్లాడుకుంటున్నామ టూంది!" అన్నాడు విజయకుమార్ ఏదో తప్పు చేసినట్లు!

అశ్చర్యంగా బావగారివంక చూస్తూ "ఇది పోట్లాటా ? అమ్మో కేమి తెలుసు? ఇప్పుడు బావా మరదళ్ళం అప్పుడు భార్యాభర్తలం కదూ?" అంది మెల్లగా రాజ్యలక్ష్మి అందంగా చూస్తూ

విజయకుమార్‌కు ముచ్చటేసింది మెల్లగా అమె గడ్డం పట్టుకుని తన మీదకు లాక్కోబోయాడు. "మాస్టారూ! పారం!" అంటూ ఇద్దరికీ మధ్య గడుక్కిన పుస్తకం అడ్డంపెట్టింది బావగారి చేతుల్లోంచి తన చేతల్ని తప్పించి చిలిపిగా చూస్తూ రాజ్యలక్ష్మి.

* * *

అనుకున్నదేమిటంటే రాజ్యలక్ష్మి విజయకుమార్‌లు మెసత్త మనమామ బిడ్డలు రాజ్యలక్ష్మిని కడుపులో ఉన్నప్పుడే విజయకుమార్ బావగారు ప్రసాదరావుగారు ఓళుభోదయాన నువ్వు మామిడిపండులాంటి కూతుర్ని కనమంటూ" దీవించి తనచేతిలోని మిఠాయిపొట్లం చేతులు అన్నపూర్ణ చేతిలో పెట్టారు "అదేమిటిబావా? తొలిసారిగా అడపిల్లను కనమంటావు? దాని కేం అది అన్న కనమన్నాడు కదా యని కంటుంది. ఆ తరువాత తిప్పలు వాని" అంటూ గోలపెట్టాడు అన్నపూర్ణభర్త రాజ్యలక్ష్మికి బాలోయే ఉండ్రి వెంకటరమణ

"ఆ దెంగ అవసరంలేదు బావా నీ లక్ష్మి బా ఇంటికోడలు నిజా! ఇంక నిశ్చింతగావుండు" అంటూ అభయమిచ్చారు ప్రసాదరావుగారు. రాజ్యలక్ష్మిని ఉయ్యాలలోవేసినప్పుడు పువ్వులా ఊగ ఇస్తూ "బాలోదలికి బామొదటి బహుమతి" అన్నారు ప్రసాదరావుగారు. "తథాస్తు" అన్నారు. బంధుజనం సంతోషంతో

అవాటి ఉయ్యాలలోని పాపాయి ఈవాటి పోఫాలోని అమ్మాయి గుండ్రటి ముఖంతో చక్కటిరూపుతో అమాయకంగా వుండే కళ్ళతో బావను ఉడిపిచేముగ్ధ. ఆ ప్రసాదరావుగారి పుత్రరత్నమే ఈ మరదలి బావ విజయకుమార్ ఆతను ఇన్‌కంటాక్సు డిపార్టుమెంటులో పని చేస్తున్నాడు రెండు సంవత్సరాలమండి. ఏలూరులో పనిచేస్తూన్న విజయకుమార్‌కు "రాజ్యలక్ష్మితో నీవివాహం నిశ్చయించామంటూ" విజయవాడలోని తండ్రిదగ్గరనుంచి "హైదరాబాదుకు ట్రాన్స్ఫర్ చేశామంటూ" పై అధికారులమంచి ఒక్కరోజే వచ్చాయి ఉత్తరాలు. హైదరాబాదును అదులోని మరదలిని ఊహించుకుని మురిసిపోయాడు బావగారు.

హైదరాబాదులో అడుగుపెట్టినవాడే వెంకటరమణ తనకూతురు రాజ్యలక్ష్మిని చూపిస్తూ "ఈ సంవత్సరం నీ మరదలు పరీక్ష పాసవుతేనే మీ పెళ్లి లేదా ఈ సంవత్సరం జరిగేదే లేదు. ఎలా తిర్చి దిద్దుతావో, లేక మన్నే పరీక్షకూర్చాస్తావో" అంటూ అమెను అప్పగించాడు అలుడికి (పూర్తిగా వాదనుకోండి) రాజ్యలక్ష్మి మొదటిరోజు ఓరచూపులతోనే బావకు కట్టేసింది. విజయకుమార్‌కు అమె చూపుల్నుంచి తప్పించుకుని చదువును చెప్పటానికి బారం రోజులు పట్టింది. కాని, రాజ్యలక్ష్మి బావగారు పాఠం మొదలుపెట్టే సమయానికి ఆడక్కుం

(మిగతా 4వ పేజీలో)

కథానిక



ఈవారం గ్రహబలం

17-4-1966 నుండి 23-4-1966 వరకు

రచన : డి. ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అస్ట్రాలజీ, చిక్కడపల్లి మెయిన్ రోడ్, హైదరాబాద్-20 ఫోన్: 38115

మేషం

(అశ్వని, భరణి కృత్తిక 1)

మీరీవారంలో మీ ఆర్థికపరిస్థితిని గురించి ఏమాత్రమూ చింతించవలసిన పనిలేదు. ద్వితీయార్థ భాగంలో అధికమైన మొత్తాలలో డబ్బు మీచేతికి అందటమూ మీరు మీరంపాదనలోని కొంత భాగమైనా మీ భవిష్యదవసరాలకోసం నిలువచేసుకొనటమూ జరుగగలవు ప్రథమార్థ భాగంలో తప్పనిసరి ఖర్చులు ఎదురైనప్పటికి మీరు యిబ్బందిపడవలసిన అవసరం వర్చడదు. మీవృత్తి వ్యాపార ఉద్యోగాలు యథారీతిగా పురోగమిస్తూనే ఉంటాయి ఈవారంలో కోర్టుకు సంబంధించినవిషయాలూ, స్పెక్యులేషన్ లాభకరం కాజాలదు మీకుటుంబ వాతావరణం సర్వసాధారణంగా మీకు మనశ్శాంతినీ, ఆనందాన్నీ అందీయగలదిగానే ఉంటుంది కాని అధికమైన బాధ్యతలు మీపైనవే ఉండటంవల్ల మీరు తగినంత సమయాన్ని మీకుటుంబవిషయాలకోసం వినియోగించలేక పోతారు. ద్వితీయార్థ భాగంలో మీ బంధుమిత్రులు మీ గృహానికి విచ్చేయటమూ, వారిని మీరు ఎంతగానో ఆదరించి వారితో హాయిగా కాలాన్ని గడిపివేయటమూ జరుగగలవు. మీ కుటుంబమందలి వ్యక్తులు మీకు అన్ని విధాలా సహకరించగలుగుతారనటంలో సందేహం ఏమాత్రమూ లేదు. ఈ వారపు ప్రథమార్థభాగంలో మీకు అధికమైన మొత్తాలలో డబ్బును ఖర్చు చేయవలసిన అవసరం ఉండవచ్చు కాని ఎప్పటికప్పుడు మీకవసరమైన డబ్బు మీ చేతికి అందుతూండటంవలన మీ కేమీ బాధ అనిపించదు. అంతేకాక మీ సంపాదనలో కొంతయినా మీరీ వారంలో నిలువచేసుకొనగల్గుతారు మీ వృత్తి వ్యాపార ఉద్యోగాలు త్వరితమైన అభివృద్ధిని సాధించగలవు. కోర్టుకు సంబంధించిన విషయాలలో మాత్రం తగు జాగ్రత్త అవసరం ఈ వారంలోని ద్వితీయార్థ భాగంలో మీరు సమాజంలో ఉన్నత స్థాయిని సాధించుకున్న వ్యక్తులతో పరిచయం చేయబడటమూ వారు మీకేదో విధంగా సహాయ పడాలని ప్రయత్నించడమూ జరుగగలదు కాని మీ ప్రయత్నాలలో ప్రథమార్థ భాగం కొన్ని ఆటంకాలు కల్గటం వల్ల స్థిరం కొంత నిష్ఫలత చెందవచ్చు కాని రాబోయే వారంలో మీ అభీష్టాలు తప్పక సిద్ధించ గలవని నమ్మటంలో తప్పేమీలేదు ప్రథమార్థ భాగంలో మీ కుటుంబ మందలి వ్యక్తి ఆరోగ్యంలో కొంత లోపం కల్గుగల దీలున్నది. అందువల్ల మీ మనస్సు కొంత ఆందోళన చెందటం జరుగవచ్చు కాని ద్వితీయార్థ భాగంలో మీ కుటుంబ వాతావరణం మీకు మనశ్శాంతిని ప్రోత్సాహాన్ని అందజేయ గల్గుతుంది.

వృషభం

(కృత్తిక 2, 3, 4 రోహిణి, మృగశిర 1, 2)

ఈవారంలోని ప్రథమార్థభాగం మీకు సంబంధించిన కార్యక్రమాలన్నింటినీలోను మీకు విజయాన్ని చేకూర్చగలుగుతుంది. కాని మీరు మీ ఆశయసాధనకోసం నిర్విరామంగా కృషిచేయక తప్పదు. ద్వితీయార్థభాగంలో మీరు తలపెట్టిన కార్యక్రమాలకు కొన్ని ఆటంకాలు ఏర్పడటమూ అని కొలది కాలం వాయిదా వేయబడటమూ జరుగవచ్చు. మీరీ వారంలో మీ ఆరోగ్యాన్నిగూర్చి తగినంతటి శ్రద్ధ వహించవలసి యుంటుంది. ఈ వారంలోని ఎక్కువభాగంలో మీ కుటుంబ వాతావరణం మీకు అనందోశ్చాహాలను అందీయగలదిగానే ఉంటుంది. మీ బంధు మిత్రులూ, మీ కుటుంబమందలి వ్యక్తులూ మీరు తలపెట్టిన కార్యక్రమాలన్నింటిలోనూ మీకు చేతోడువాతోడుగా ఉండగలరు. కాని ద్వితీయార్థభాగంలో మీ పిల్లల ఆరోగ్యంలో లోపం కలగటంవల్ల మీరు కొంత ఆందోళన చెందటం జరుగవచ్చు. ఈవారంలో మీరు అధికమైన మొత్తాలలో డబ్బు ఖర్చుచేయవలసి యుండవచ్చు కాని మీకుఆదాయం తగినంత మిక్కువగానేఉండటంచేతమీకేవిధంగానూ యిబ్బందిపడవలసిన అవసరం ఉండదు మీవృత్తి వ్యాపార, ఉద్యోగాలలో కొంత ఆటంకం ఏర్పడుతున్నా అభివృద్ధి సాధి చబడుతూనే ఉంటుంది. కోర్టుకు సంబంధించిన విషయాలూ, స్పెక్యులేషనూ ప్రథమార్థభాగంలో మాత్రమే విజయవంతం కాగల్గుతాయి.

మిథునం

(మృగశిర 3, 4 ఆర్ద్ర పునర్వసు 1, 2, 3)

ఈ వారంలో మీ కుటుంబ వాతావరణం మీకెంతో ఆనందోశ్చాహాలను అందీయగలదిగా ఉంటుందని చెప్పవచ్చు వాతావరణంలో మీ గృహానికి మీ బంధు మిత్రులు వచ్చేయగలరు. మీకుటుంబ మందలి వ్యక్తులు మీరు తలపెట్టిన కార్యక్రమాలన్నింటిలోనూ మీకు తోడ్పడి మీకు విజయాన్ని చేకూర్చగల్గుతారు. ఈవారంలోని ఆర్థిక పరిస్థితి మీ కన్నివిధాలా సంతృప్తినీయగలదిగానే ఉంటుంది. ఈవారమంతా మీరు అధికమైన మొత్తాలలో ధనలాభాన్ని పొందుతూనే ఉంటారు. మీ సంపాదనలో కొంతభాగం మీ భవిష్యదవసరాలకోసం నిలువచేసుకొనటం కూడా తప్పక జరుగుతుంది. మీ వృత్తి, వ్యాపార, ఉద్యోగాలు త్వరితగతిని పురోగమించగల్గుతాయి. స్పెక్యులేషన్‌లో మీకు విజయమే లభిస్తుంది. కాని కోర్టుకు సంబంధించిన విషయాలు ఈవారంలో లాభకరం కాలేకపోవచ్చు, వీటి ఎలా ఉన్నా మీకు సంబంధించిన కార్యక్రమాలలోనూ సంతృప్తినీయగల్గుతుంది. కాని ఏ విషయాన్ని గూర్చి మీరు అనవసరంగా ఆందోళన చెందనవసరంలేదు ఈ వారంలోని మొదటి రోజు చివరిరోజు మీకనుకూలమైన వాతావరణాన్ని ఏర్పాటు చేయగల్గుతాయి ఈ వారంలో మీ కుటుంబమందలి వ్యక్తుల ఆరోగ్యంలో లోపం కల్గటంవల్ల మీరు కొంత ఆందోళనచెందం జరుగవచ్చు. ఈ వారంలో మీ బంధు మిత్రులు మీకు తగినంతగా సహాయం చేయలేకపోతారు. మీ ఆర్థిక పరిస్థితి యీవారంలో అంతగా సంతృప్తినీయగలదిగా ఉండదు. కాని ధనాభావంవల్ల మీరు ఇబ్బందులపాలుకావలసిన అవసరం మాత్రం ఉండదు. మీరు తలపెట్టిన కార్యక్రమాలన్నీ యథారీతిగా కొనసాగించబడగలవు మీవృత్తి వ్యాపార ఉద్యోగాలతో సామాన్యమైన అభివృద్ధి మాత్రమే సాధింపబడగలదు. కోర్టుకు సంబంధించిన విషయాలూ స్పెక్యులేషనూ యీ వారంలో లాభదాయకం కాజాలవనే చెప్పాల్సి ఉంది

కన్య

(ఉత్తర 2, 3, 4 హస్త, చిత్త 1, 2)

ఈవారంలో మీ కుటుంబ వాతావరణం మీకతగా ఆనందోశ్చాహాలను అందించలేకపోవచ్చు. ప్రథమార్థభాగం మాత్రం కొంత అనుకూలమైన వాతావరణాన్ని ఏర్పాటు చేయగల్గుతుంది. కాని ద్వితీయార్థభాగంలో మీ బంధు మిత్రులూ, మీకుటుంబమందలివ్యక్తులూ మీ మనస్సుకు ఏదోరీతిగా చికాకును కల్గించుటకే జరుగగలదీలున్నది. ఆర్థిక విషయాలలో మీరీవారంలో చాలా జాగ్రతగా ఉండవలసియుంటుంది. మీకు లాభదాయకంగాని ఏ విషయంకోసమూ మీరు డబ్బును వెచ్చించటం మంచిది కాదు. మీతోటి వారు మిమ్మల్ని లోభియని ఎగతాళి చేసినా లెక్కచేయకుండా మీచేతికి దొరికిన ప్రతివైసీకం నిలువచేసుకొనటానికి ప్రయత్నించటమేశ్రేయస్కరం అవసరం. మీ వృత్తి వ్యాపార, ఉద్యోగాలు ఈవారంలో మీకంతగా ప్రోత్సాహాన్ని యివ్వలేకపోవచ్చు కోర్టుకు సంబంధించిన విషయాలు. స్పెక్యులేషనూ ఈ వారంలో లాభదాయకం కాజాలవు ఈ వారంలోని ప్రథమార్థ భాగంలో మీకనుకూలమైన వాతావరణం ఏర్పడం వల్ల ఈ వారమంతా హాయిగానే గడచిపోతుందని మీరు అభిప్రాయ పడవచ్చు కాని మీ రేవిషయంలోనూ తొందర పడకుండా చాలా జాగ్రత్తగా మెలగవలసి యుంటుంది. మిమ్మల్ని ఏవో కారణంగా యితరులు దూషించినప్పటికీ వారి మీద ప్రతీకారాన్ని తలపెట్టటం మంచిది కాదు యత్న పరికరాల వల్ల మీ కీడు కలగకుండా జాగ్రత్తపడటం అవసరం,

తుల

(చిత్త 3, 4 స్వాతి విశాఖ 1, 2, 3)

మీ ఆర్థిక పరిస్థితి మీకెంతో సంతృప్తినీయ గలదిగా ఉంటుందనే చెప్పవచ్చు మీకు బాకీ వున్నవారు ఈ వారంలో తప్పక మీకు తమ బాకీని మీకు చెల్లించి వేయగల్గుతారు. అంతేకాక వ్యాపారరీత్యానూ స్పెక్యులేషన్ ద్వారానూ మీరీ వారంలో అధికమైన ధనలాభాలను పొందగల సావకాశం ఉంది మీవృత్తులో ఉద్యోగాలు సంతృప్తి కరంగా సాగిపోతాయి. కోర్టుకు సంబంధించిన విషయాలు మీకు అనుకూలంగానే పరిష్కరింప బడగలవు మీ కుటుంబమందలి వ్యక్తుల ఆరోగ్యం అంతగా సంతృప్తి కరంగా లేక పోయినా వారు మీరు తలపెట్టిన కార్యక్రమాలన్నింటిలోనూ మీకు తగినంతటి ప్రోత్సాహాన్ని అందజేయ గల్గుతారు. మీ బంధుమిత్రులు మిమ్మల్ని మీ కార్యక్రమాలలో విజయవంతులు కాగలిగేట్టు చేయగలరు. మొత్తంమీద ఈ వారమంతా మీరు చాలా ఉత్సాహవంతంగా కనిపిస్తారనే కలుగవచ్చు. మీ ఆరోగ్యంలో లోపం కలగకుండా కూడా మీరు జాగ్రత్త పడవలసిన అవసరమే ఉంది.

వృశ్చికం

(విశాఖ 4, అనూరాధ జ్యేష్ఠ)

మీ ఆర్థిక పరిస్థితిని గూర్చి మీరీ వారంలో ఏమాత్రమూ చింతించ వలసిన పనిలేదు ప్రథమార్థ భాగంలో మీరు ఎదురు చూచిన డబ్బు సరిగా సమయానికి మీ చేతికి అందక పోవచ్చు కాని ధనాభావంవల్ల మీరు యిబ్బందులు పడవలసిన అవసరం మాత్రం కలగదని మీ వృత్తి వ్యాపార ఉద్యోగాలు యథారీతిగా పురోగమిస్తూనే ఉంటాయి స్పెక్యులేషన్ ఈ వారపు ద్వితీయార్థ భాగంలో విజయవంతం కాగల్గుతుంది కోర్టుకు సంబంధించిన విషయాలలో మాత్రం తగు జాగ్రత్త అవసరం ఈ వారంలోని ద్వితీయార్థ భాగంలో మీరు సమాజంలో ఉన్నత స్థాయిని సాధించుకున్న వ్యక్తులతో పరిచయం చేయబడటమూ వారు మీకేదో విధంగా సహాయ పడాలని ప్రయత్నించడమూ జరుగగలదు కాని మీ ప్రయత్నాలలో ప్రథమార్థ భాగం కొన్ని ఆటంకాలు కల్గటం వల్ల స్థిరం కొంత నిష్ఫలత చెందవచ్చు కాని రాబోయే వారంలో మీ అభీష్టాలు తప్పక సిద్ధించ గలవని నమ్మటంలో తప్పేమీలేదు ప్రథమార్థ భాగంలో మీ కుటుంబ మందలి వ్యక్తి ఆరోగ్యంలో కొంత లోపం కలుగగల దీలున్నది. అందువల్ల మీ మనస్సు కొంత ఆందోళన చెందటం జరుగవచ్చు కాని ద్వితీయార్థ భాగంలో మీ కుటుంబ వాతావరణం మీకు మనశ్శాంతిని ప్రోత్సాహాన్ని అందజేయ గల్గుతుంది.

ధనుస్సు

(మూల పూర్వాషాఢ ఉత్తరాషాఢ 1)

ఈవారంలోని అద్యంతాలుమాత్రమే మీకు అనుకూలమైన వాతావరణాన్ని ఏర్పాటు చేయగల్గుతాయి. మిగిలిన దినాలలో మీరుఎంతగా ప్రయత్నించినా మీ పనులలో మీరు ఆశించినంతటి విజయం కలుగదు, అయినప్పటికీ మీరు నిరుత్సాహపడవలసిన అవసరం లేదు. మీకీ విషయంలోఅవజయమూ నష్టమూ సంభవించవని మాత్రం నిస్సంశయంగా చెప్పవచ్చును మీ కెవ్వరితో ఏ విధమైన సంప్రదింపులు జరిపినా తగినంతటి జాగరూకతతో వ్యవహరించటమేమంచిది మీ ఆరోగ్యం విషయంలో కూడా మీరు తగినంతటి శ్రద్ధవహించాల్సి వుంటుంది ఈ వారంలో మీ ఆర్థిక పరిస్థితి మీకు చాలా సంతృప్తినీయగల్గుతుందని చెప్పే సావకాశం లేదు. కాని ధనాభావంవల్ల మీరు యిబ్బందులు పడవలసిన అవసరం మాత్రం ఉండదని నిస్సంశయంగా చెప్పవచ్చును. మీ మిత్రులు మీకు అన్ని విధాలా తోడ్పడుతూ మీ కార్యక్రమాలను విజయవంతం చేయగల్గుతారు. మీ వృత్తి వ్యాపారఉద్యోగాలలో సామాన్యమైన అభివృద్ధి మాత్రమే సాధింపబడగలదు. కోర్టుకు సంబంధించిన విషయాలలోనూ, స్పెక్యులేషన్‌లోనూ ఏ కొంతయినా విజయమే సూచింపబడుతున్నది. మీ కుటుంబ వాతావరణం సర్వసాధారణంగా మీకు మనశ్శాంతిని ఆనందోశ్చాహాలనూ అందించేదిగానే ఉంటుంది. కాని మీ పిల్లల ఆరోగ్యంలో లోపంవల్ల మీరు కొంత ఆందోళన చెందటం జరుగవచ్చు.

మకరం

(ఉత్తరషాఢ 2, 3, 4, శ్రవణం, ధనిష్ఠ 1, 2)

మీ కుటుంబ వాతావరణం ఈ వారంలో మీకు సామాన్యమైన సంతృప్తిని మాత్రమే అందజేయగలదిగా ఉంటుంది. కొన్ని ముఖ్యమైన విషయాలలో మీ కుటుంబమందలి వ్యక్తులమధ్య భేదాభిప్రాయాలు ఏర్పడటం జరుగవచ్చు కాని దానివల్ల మీ మనశ్శాంతి కేమీ భంగంకలగదు, ఈ వారంలోని ప్రథమార్థభాగంలో మీ ఆర్థిక పరిస్థితి మీకు తృప్తినీయగలదిగానే ఉంటుంది. కాని ద్వితీయార్థభాగంలో తప్పనిసరిగా అధికమైన మొత్తాలలో డబ్బును ఖర్చు చేయవలసిన అవసరం ఏర్పడటం వల్ల మీరు కొంత యిబ్బందిని ఎదుర్కొనవలసి యుండవచ్చు. ఏది ఎలా ఉన్నా మీరు తలపెట్టిన కార్యక్రమాలు ధనాభావ కారణంగా నిలువుపరచ వేయబడవని మాత్రం దృఢంగా చెప్పవచ్చును. మీ వృత్తి వ్యాపార ఉద్యోగాలు యథారీతిగా సాగిపోతూనే ఉంటాయి కోర్టుకు సంబంధించిన విషయాలూ స్పెక్యులేషనూ యీ వారంలో లాభదాయకం కాజాలవు ఎన్ని విధాల చూచినా ఈవారపు ప్రథమార్థభాగం ద్వితీయార్థ భాగం కంటె మెరుగుగా ఉంటుందనే చెప్పవచ్చు అందువల్ల మీరు తలపెట్టిన ముఖ్య కార్యక్రమాలన్నింటిలో ప్రథమార్థ భాగంలోనే ముగించివేయ ప్రయత్నించటం మంచిది ద్వితీయార్థ భాగంలో మీరు ప్రయోజన రహితమైన ప్రయాణం చేయవలసిన అవసరం కలుగవచ్చు. మీ ఆరోగ్యంలో లోపం కలగకుండా కూడా మీరు జాగ్రత్త పడవలసిన అవసరమే ఉంది.

కుంభం

(ధనిష్ఠ 3, 4, శతభిషం పూర్వాభాద్ర 1, 2, 3)

ఈ వారము కూడా మీకు అనుకూలమైన వాతావరణాన్నే ఏర్పాటు చేయగలుగుతుంది. మీరీ వారంలో తలపెట్టిన కార్యక్రమాలన్నీ విర్విఘ్నంగా కొనసాగింపబడి విజయవంతం కాగల్గుతాయి. ఈ వారమంతా మీరు ఉన్నత స్థాయిగల వ్యక్తులతో కలసిమెలసి తిరుగుతూ వారి సహాయ సహకారాలను పొందగల్గుతారు. మీ ఆరోగ్యం చాలా సంతృప్తికరంగా ఉంటూ మీకన్నివిధాలైన సుఖ భోగాలనూ అందచేయగల్గుతుంది. మీ కుటుంబ వాతావరణం మీకు వారంలో ఎంతో ఆనందోశ్చాహాలను అందచేయగలదిగా ఉంటుందని చెప్పవచ్చు వారి మధ్యలో మీ బంధుమిత్రులు మీ గృహానికి విచ్చేయటమూ, వారిని మీరు ఎంతగానో ఆదరించి వారితో హాయిగా కాలాన్ని గడిపివేయటమూ జరుగగలవు. మీ కుటుంబమందలి వ్యక్తులు మీకు అన్ని విధాలా సహకరించగలుగుతారనటంలో సందేహం ఏమాత్రమూ లేదు. ఈ వారపు ప్రథమార్థభాగంలో మీకు అధికమైన మొత్తాలలో డబ్బును ఖర్చు చేయవలసిన అవసరం ఉండవచ్చు కాని ఎప్పటికప్పుడు మీకవసరమైన డబ్బు మీ చేతికి అందుతూండటంవలన మీ కేమీ బాధ అనిపించదు. అంతేకాక మీ సంపాదనలో కొంతయినా మీరీ వారంలో నిలువచేసుకొనగల్గుతారు మీ వృత్తి వ్యాపార ఉద్యోగాలు త్వరితమైన అభివృద్ధిని సాధించగలవు. కోర్టుకు సంబంధించిన విషయాలలో మాత్రం తగు జాగ్రత్త అవసరం ఈ వారంలోని ద్వితీయార్థ భాగంలో మీరు సమాజంలో ఉన్నత స్థాయిని సాధించుకున్న వ్యక్తులతో పరిచయం చేయబడటమూ వారు మీకేదో విధంగా సహాయ పడాలని ప్రయత్నించడమూ జరుగగలదు కాని మీ ప్రయత్నాలలో ప్రథమార్థ భాగం కొన్ని ఆటంకాలు కల్గటం వల్ల స్థిరం కొంత నిష్ఫలత చెందవచ్చు కాని రాబోయే వారంలో మీ అభీష్టాలు తప్పక సిద్ధించ గలవని నమ్మటంలో తప్పేమీలేదు ప్రథమార్థ భాగంలో మీ కుటుంబ మందలి వ్యక్తి ఆరోగ్యంలో కొంత లోపం కలుగగల దీలున్నది. అందువల్ల మీ మనస్సు కొంత ఆందోళన చెందటం జరుగవచ్చు కాని ద్వితీయార్థ భాగంలో మీ కుటుంబ వాతావరణం మీకు మనశ్శాంతిని ప్రోత్సాహాన్ని అందజేయ గల్గుతుంది.

మీనం

(పూర్వాభాద్ర 4 ఉత్తరాభాద్ర, రేవతి)

మీనిత్యావసరాలకు సరిపోయేటంతటి డబ్బు మాత్రమే మీకీ వారంలో మీచేతికి అందగల్గుతుంది ఈ వారపు ప్రథమార్థ భాగం ఆర్థికవిషయాలలో కొంతయినా సంతృప్తినీయగల్గుతుందని చెప్పవచ్చు. కాని ద్వితీయార్థ భాగంలో మీరు తలపెట్టిన కార్యక్రమాలకు అవసరమైన డబ్బు సరిగాసమయానికి మీచేతికి అందక పోవటం వల్ల మీరు కొంత యిబ్బందిపడవలసిన అవసరం కలుగవచ్చు. మీ వృత్తి వ్యాపార ఉద్యోగాలలో యిక్కడా కొన్ని చిక్కు పరిస్థితులు ఎదురవుతూనే ఉంటాయి కోర్టుకు సంబంధించిన విషయాలూ, స్పెక్యులేషనూ యీ వారంలో లాభదాయకం కాజాలవు. ఈ వారంలో మీ కుటుంబ వాతావరణం మీకు చాలావరకుపూన్నీ ప్రోత్సాహాన్నీ అందజేయగలదిగా ఉంటుందని చెప్పే సావకాశంలేదు మీ పిల్లల ఆరోగ్యంలో ద్వితీయార్థభాగంలో లోపం కల్గటంవల్ల మీరు కొంత ఆందోళన చెందటం జరుగవచ్చు. ఎన్ని విధాలచూచినా ఈవారపు ప్రథమార్థభాగం మాత్రమే మీకు అనుకూలమైన వాతావరణాన్ని ఏర్పాటు చేయగలదిగా ఉంటుందని చెప్పవలసి యున్నది ఏ విషయంలోనూ ఘనమైన విజయాన్ని సాధించాలని ఆశలు పెట్టుకొని ప్రయోజనంలేదు. అయినప్పటికీ మీరు నిరుత్సాహపడవలసిన అవసరం లేదు. సుమారు వెల రోజులలో మీ అభీష్టాలు సిద్ధించగల సావకాశంఉంది.

మీ ప్రశ్నకు జవాబు

1. కె. కనుమ, హైదరాబాదు:—అవుతారు
2. కె. ఫాస్కరనీత, హైదరాబాదు:—సందేహంలేదు.
3. ఎస్. వెంకటేశ్వర్లు హైదరాబాదు:—ఫలితం అనుకూలమే
4. కె. కిష్టయ్య కొత్తపల్లి:—నిస్సందేహంగా.
5. పి. వి. రాములు, చెర్ల చామర్ పల్లి:—దొరకగలదు.
6. పేక్ దాందీ, చిన్నిమెటుపల్లి,—నమ్మకంలేదు.
7. ఎమ్. శివకుమార్, శంకరపల్లి:—నమ్మకంలేదు.
8. వై. జాడిశ్రీ, హైదరాబాదు:—1967లో అగును.
9. జాలు సర్వయ్య, నిర్మల్:—మీ ఆశలు ఫలించును.
10. సి. మల్లేశం కరీంనగర్:—అవుతారు
11. బి. ఎ. నారాయణ, వరంగల్:—మే లో కావచ్చును.
12. బి సుభద్ర, కరీంనగర్:—కాగలదు
13. ఎ. ఓదమ్మ, కరీంనగర్:—నమ్మకం లేదు.
14. ఎ రాఘవరావు, బంగోలు:—నమ్మకంలేదు.
15. మే. వీరేశం యాప్రాల్:—ఏదో కారణాన ఆలస్యమగును.
16. పి. అనంతరెడ్డి అయిలెల్లి:—దొరుకుతుంది
17. శ్రీనివాసరావు, బకురీ:—రెండు సంవత్సరాలు పట్టును.
18. కె. ఎస్. నరసమ్మ యాప్రాల్:—చేరగలరు.
19. డి. బాలరాజు, హైదరాబాదు:—నమ్మకంలేదు
20. వి. కామేశ్వరరావు విజయనగరం:—మూలై వరకుచిక్కుతుండును
21. కె. యాదగిరి, ఘటకేశ్వరం:—ఆగస్టులో దొరుకును.
22. యం. సీతారామరావు వల్లగొండ:—ప్యాసు అగుదురు.
23. బి. సత్యనారాయణ, హైదరాబాదు:—అవుతారు.
24. వి. సుదర్శన్, హైదరాబాదు:—వర్మచెంటు జాతేదొరుకుతుంది.
25. ఎ. అయ్యయ్య, సికింద్రాబాదు:—నమ్మకంలేదు.
26. కె. లింగమూర్తి, కామారెడ్డి:—మీరు చిక్కులలోపడకుండాజాగ్రత్త పడండి.
27. టి. వరదారెడ్డి, హైదరాబాదు:—ప్యాసుమాత్రం కాగలదు
28. టి పి లక్ష్మణ సిద్ధిపేట.—మార్య సమస్కారాలు చేయటం మంచిది.
29. డి. కె. మాడిక్యప్రభ హైదరాబాదు:—ప్రయత్ని చండి
30. వి. విశ్వనాథం హైదరాబాదు:—అవుతారు.
31. ఎస్. సత్యనారాయణ జడిచర్ల:—అవుతారు.
32. సి. కష్ణయ్యగౌడ్, తుడిగి:—కాగలదు.
33. సి. ఎన్. విజయకుమార్ రెడ్డి సికింద్రాబాద్:—చదువగలరు
34. వి. పూ. చంద్రరావు ఎనమర్ల:—1968లో
35. ఎం. రంగనాథరావు మేడిపల్లి:—అవుతారు
36. ఎస్. కమల, హైదరాబాదు:—ఆగస్టుమండి
37. ఎ. వెంకటరత్నం హైద్రాబాదు:—ఈ సంవత్సరాంతంలో
38. ఎ. శ్రీనివాసు ఘటకేశ్వరం:—కాగలదు
39. ఎ. నాగేంద్ర ఘటకేశ్వరం:—ద్వితీయార్థ శేడిలో
40. వి. గోపాల కృష్ణ వనపర్తి:—నమ్మకం లేదు
41. జి. మాధవరావు పిడిదెడు:—అగును
42. టి. లక్ష్మణ సిద్ధిపేట:—రేడియో కోసం ఆత్యహత్య అవసరం లేదు
43. అ. సంగోటం హాలె:—ఒకవేళదొరకవచ్చు
44. అ. కనన్. కొత్తపల్లి:—పోగలరు
45. బాలమునుస్వామి రెడ్డి హైదరాబాదు:—నమ్మకం లేదు
46. జి. బాలకృష్ణారెడ్డి కూకెల్ల:—రెండవకాసులో
47. మొ. జగన్నాథరెడ్డి నిర్మల్:—దొరకును
48. కె. సత్యవతి రామాయంపేట:—వచ్చే సంవత్సరం
49. ని. బాలసాగేశ్వరి సికింద్రాబాదు:—జూలైలో ఉద్యోగంలో చేరగలరు
50. వి. శ్రీరాములు కరీంనగర్:—కాగలరు

కూపను

పేరు	....	....	....	....
జననసలము, సమయము. తేదీ	....	....	....	....
ప్రశ్న (వ్రాయుచున్న సమయము. తేదీ	....	....	....	....
ప్రస్తుతవృత్తి మరియు చిరునామా	....	....	....	....
ప్రశ్న	....	....	....	....

(మీ జాతక చక్రము ఉన్న యెడల దీనితో జతపరచండి)

భాగవతి మరదలు

(8వ పేజీ తరువాయి)

డానే "బావా! నువ్వు తెల్ల ప్యాంటు వేసుకుంటే బావుంటావు అలా గ్రాపుదువ్వుకోకు టక్ చేసుకో" అంటూ సలహాలు ఇవ్వటం మొదలు పెడుతుంది.

విజయకుమార్ విధిలేక అమె ఇచ్చిన సలహాను ఆచరణలో పెట్టటం జరుగుతున్నాడు మరదలి మాటను చదువు మీదకు మళ్ళించాలనే ఉద్దేశ్యంతో.

పాపం విజయకుమార్ రోజూ ఆఫీసు నుంచి వస్తూనే మరదలికి పాఠాలు చెప్పటానికి కూర్చుంటాడు. కాని. రాజ్యలక్ష్మి అది సాగనివ్వక బావగార్ని ముచ్చటగా మురిపిస్తూ పడిపిస్తూంటుంది "ఈ రోజు రాజ్యలక్ష్మి మాటలు ఎంతమాత్రమూ వినకూడదు "అనుకుంటూ వచ్చాడు విజయకుమార్ ఇంతలోకే పేరుమార్చుకోమంటూ ఓ ఉచిత సలహా పడేసింది.

* * *

విజయకుమార్ ముఖం ముడుచుకుని దూరంగా జరిగాడు మరదలు చిక్కుపోవడంతో "కోపం వచ్చిందా బావా? అంటూ దగ్గరగా జరిగింది మెల్లగా రాజలక్ష్మి బావగారికికతగిలేతగలవట్టుగా బావగారి గిలిగింతలు పెట్టినట్లయింది రాజ్యలక్ష్మి ఇకాస్త దగ్గరగా జరిగింది బావగారి ముఖంలోకి చిలిపిగా చూస్తూ "లక్ష్మి" అంటూ విజయకుమార్ అమె చేతిని తన చేతిలోకి తీసుకున్నాడు

"బావా!" అంటూనే వచ్చేశా నన్నట్టుగా దూసుకువచ్చి బావగారి వళ్ళో పడ్డాడు భార్గవ భార్గవ రాజ్యలక్ష్మి తమ్ముడు చటుక్కున రాజ్యలక్ష్మి చేతిని వదిలేశాడు విజయకుమార్ కొద్దిగా దూరంగా జరుగుతూ రాజ్యలక్ష్మి వస్తూన్న నవ్వును ముసిపటితో అపి "భాగ్యా! అమ్మ పిలుస్తూంది. నువ్వెళ్లు నేను చదువుకోవాలి" అంది చిరుకోపం ధ్వనించేటట్టుగా

"నీకేం నీ విక్కడ వుంటే! నువ్వు బావాలంటే చదువుకో నేనూ బావా అడుకుంటాం." అని అక్కకు సమాధానం చెప్పి "కదూ! బావా" అంటూ రెండు చేతులతోనూ బావగారి ముఖాన్ని తన వైపు తిప్పుకున్నాడు భార్గవ

విజయకుమార్ విధిలేక నవ్వి "అవును" అంటూండగానే వెంకటరమణ వచ్చాడు 'అదేమిట్రా భార్గవా? బావ బట్టలు నలిపేస్తున్నావు. అక్కయ్యకు బావ పాఠాలు చెప్తున్నాడు. నువెళ్లి ఆడుకో" అంటూ కూకలేస్తూ భార్గవ "బావ పాఠాలు చెప్పటంలేదు బావన్నా... అంటూనే అక్కయ్య ముఖ కేసిచూచి చిటుక్కున బావ వళ్ళో చిందూకి పిరిలోకి పరిగెత్తాడు

వెంకటరమణ అల్లుడి చూస్తూ "ఏమయ్యా! మీ మాన్నగారి దగ్గర నుంచివుత్తరాలేమయినావస్తున్నాయా? అంటూ ప్రశ్నించాడు భార్గవవళ్ళోంచి లేచిపోవడంతో తేలిగ్గా ఊపిరిపీల్చుకుని "ఏమీరాలేదు మామయ్యా" అంటూ సమాధానమిచ్చాడు.

వర్లే!.....ఏం లక్ష్మి ఎలాపాగుతూంది నీ చదువు 'అంటూ కూతుర్ని అడిగాడు విజయకుమార్ కళ్లు రాజ్యలక్ష్మివైపు తిరిగాయి. "ఏం చదువో బావన్నా! ఏమీ తలకెక్కటంలేదు..... అనాలు తయిన చదవనిస్తేనా? వచ్చిన పృటిమంచే ఒక్కటేపోటాట" అంది అంతవరకూ మౌనంగావున్న రాజ్యలక్ష్మి తకిమని తండ్రికి జవాబుగా బావగారి మీద ఫిర్యాదు చేస్తున్నట్టుగా

విజయకుమార్ గతుక్కుమన్నాడు. "ఇడివెడంత గుమ్మడికాయ కత్తిపీటకు లోకువట అల్లావుంది నీ పని. నేనువచ్చి నప్పటినుంచీ చదవమనిగోలపెడుతూంటే నీ చదువు నేను పాడనియ్యటంలేదా?" అంటూ మామగారివైపుతిరిగి "చూడు మామయ్యా నీ ఎదురుగానే ఎలా అనేస్తుందో" "ఊళ్ళోవాళ్ళందరూ బాకులోకువ-నేను బావెళ్ళానికి లోకువ" అంటూ బాహాయాట్ట వెంకటకెవరో" అంటూ గోలపెట్టాడు విజయకుమార్.

వాళ్లిద్దరి మాటలూవింటూ ముసిముసిగానవ్వుకుంటూ లోపలకు వెళ్ళిపోయాడు వెంకటరమణ

విజయకుమార్ కోపంగా రాజ్యలక్ష్మి వంక చూశాడు. రాజ్యలక్ష్మి చిలిపిగా నవ్వుతూ బావగారికి దగ్గరగా జరిగి. "బావా! సారీ...మాష్టారూ! కోతికి కొబ్బరికాయ దొరకటమంటే ఏమిటో తెలుసూ!... ఇదే! ఇవ్వాళ్ళనుంచీ సరదాగా ఎవర్నయినా ఏడిపిద్దామని వుంటేది. ఎవరుబాగా అవ్వడు ఏడిపించటానికి! ఇప్పుడు మీరొచ్చారుక బాయని ఏదో సరదాగా మాట్లాడితే అలా వుడికిపోతావేం బావా?" అంటూ నొక్కి పలికింది రాజ్యలక్ష్మి లోపలనుంచి కూతురి మాటలువిన్న భార్యాభర్తలు నవ్వుకున్నారు ముసిముసిగానూ మాచుకుని.

బావగారికి మతిపోయింది. "ఏమిటే మిటీ? నన్ను చూస్తే నీకు ఏడిపించాలని పిస్తుందా? ఎవ్వరూ లేనప్పుడు తన్నాలనికూడా అనిపించటంలేదూ" అన్నాడు కోపంగా అ దంగా నవ్వుతున్న రాజ్యలక్ష్మితో

"ఛ! ఆదేమిటిబావా! అలాగంటారు ఎవరయినా భార్యాభర్తలు కొట్టుకుంటారేమిటి? నేనుసరదాగా మాట్లాడకాను కాని కొడతానేమిటి? కళ్ళు పోవూ? "అంటూ గబుక్కున బావగారి కాళ్ళు కళ్ళకు అద్దుకుంది రాజ్యలక్ష్మి

జారినవమిటను సవరించుకుంటూ అ దంగా బావగార్ని చూచే మరదల్ని చూచి బావగారికోపమ కా మచలా కరిగిపోయింది అమెను గుక్కున కౌగిలిలోబంధించి "రాజా! ఇ తమంచి దానిని అ దరిముందూ నవ్వేడిపి చటం బాగుంది పేరుమార్చుకోమంటూ" అంటూ లాలనగా అడిగాడు కౌగిలిలో కరిగిపోతూన్న మరదలిని

రాజ్యలక్ష్మి పెట్టున నవ్వింది నెమ్మదిగా బావగారి చేతులో చిటపిటచుకుని "ఆ మాత్రం తెలియదా బావా? పెళ్ళయితే మీతో